# రావణాసురుడి దశకంఠాలు

పిల్లలూ రావణాబ్రహ్మకి పది తలకాయలు, ఇరవై చేతులు అని మీకు తెలుసు కదా. అసలు ఆ పది తలకాయలు ఎలా వచ్చినాయో తెలుసా మీకు ?

విష్ణుమూర్తి నృసింహావతారం ఎత్తి హిరణ్య కశిపుడిని చంపుతున్నప్పుడు ఆయనతో హిరణ్యకశిపుడు " నీవు మోసంతో స్తంభములో నుంచి వచ్చి ఇరవై గోళ్ళతో నన్ను చంపుతున్నావు. నీకు ఇది న్యాయమా?" అని అడుగుతాడు.

దానికి విష్ణుమూర్తి ఏమన్నాడో తెలుసా ? "సరే వచ్చే జన్మలో నీకు ఇరవై చేతులు, పది తలకాయలు ప్రసాదిస్తాను. నేను సామాన్య మానవుడిగా రెండు చేతులతో పుట్టి నిన్ను వధిస్తాను" అని చెప్పాడు. అందుకే రావణాసురుడికి దశకంఠాలు ఉన్నాయి.

అదర్రా పిల్లలూ మన రావణాబ్రహ్మకి దశకంఠాలు ఎలా వచ్చాయో ఇప్పుడు తెలిసింది కదా.

Keywords: daSakanTha, rAvaNA brahma, ravaNAsuruDu, daSakanThuDu, narasimha avatAram, hiraNyakaSipuDu,



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com